క్లుప్తంగా

పథకాల అమలులో వారధిగా నిలవాలి

ఆసిఫాబాద్: సంక్షేమ పథకాల అమలుకు జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో డీపీఆర్‌వో సంపత్‌కుమార్‌తో కలిసి జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిసి భోజనం చేశారు.

31న మున్నూరు కాపు సంఘం ఎన్నికలు

ఆసిఫాబాద్: ఈ నెల 31న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో మున్నూరు కాపు మండల కార్యవర్గం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న తెలిపారు. ఆదివారం సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండల కమిటీ కాలపరిమితి ముగియడంతో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంఘ నాయకులు హాజరు కావాలని పేర్కొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడికి సన్మానం



సుంకరి పెంటయ్యను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

ఆసిఫాబాద్: బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సుంకరి పెంటయ్యను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం భవనంలో శాలువాతో సన్మానించారు. పెంటయ్య మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న, గడ్డల వెంకన్న, జక్కయ్య, నారాయణ, శంకర్, రమేశ్, మధూకర్, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న యోగా శిక్షకుడు, స్థానికులు

సిర్పూర్(టి): గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం సిర్పూర్(టి) మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని గంగాయిగూడ కాలనీకి చెందిన యోగా శిక్షకుడు అశోక్ ఆర్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు. సమాజంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, స్థానికులు పందిర్ల అనిల్, మనోజ్, పైడి విజయ్, శ్రీధర్, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



రెబ్బెన: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న తహసీల్దార్ రామ్మోహన్‌రావు



రెబ్బెన: జవాన్ల వేషధారణలో చిన్నారులు



కౌటాల: నృత్యం చేస్తున్న చిన్నారులు

మువ్వన్నెల రెపరెపలు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లోకేశ్వర్ రావు, డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ చిత్తరంజన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ భవన్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భుజంగరావు, ఏఎంసీ కార్యాలయంలో కార్యదర్శి అశ్వక్ అహ్మద్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లాలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో సందడి చేశారు. సిర్పూర్ (టి)లోని ఎస్ఆర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు 130 ఫీట్ల పొడువు గల జాతీయ జెండా ఊరేగించారు.

– సాక్షి నెట్‌వర్క్



రెబ్బెన: విన్యాసాలతో ఆకట్టుకుంటున్న విద్యార్థులు



కెరమెరి: వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆసిఫాబాద్: జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు



ఆసిఫాబాద్: ఎస్పీ కార్యాలయంలో..



పెంచికల్‌పేట్: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు



లింగాపూర్: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పెద్దిరాజు



బెజ్జూర్: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ భూమేశ్వర్, అధికారులు



ఆసిఫాబాద్: సింగిల్‌విండో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ అలీబిన్ అహ్మద్



ఆసిఫాబాద్: డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్



దహెగాం: జెండా ఎగురవేస్తున్న ఎంఈవో



దహెగాం: తహసీల్దార్ కార్యాలయంలో..



ఆసిఫాబాద్: బీఆర్ఎస్ భవన్‌లో..



జైనూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



కెరమెరి: జాతీయ నాయకుల వేషధారణలో..



కౌటాల: జెండాకు వందనం చేస్తున్న అధికారులు



సిర్పూర్(టి): జెండా ఊరేగిస్తున్న విద్యార్థులు



కౌటాల: జాతీయ నాయకుల వేషధారణలో..

గ్రామీణ యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

రెబ్బెన: గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్య రమేశ్, మాజీ జెడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం పులికుంట, తక్కళ్లపల్లి, రోళ్లపాడు గ్రామాల పరిధిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. నాయకులు కొవ్వూరి శ్రీనివాస్, గాజుల రవీందర్, దేవాజీ, వెంకటేశం చారి, గంటుమేర, సుదర్శన్ గౌడ్, గుంపుల విమలేశ్, చిరంజీవిగౌడ్, రాజేశ్, పులికుంట మాజీ సర్పంచ్ పోషమల్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బెజ్జూర్: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ తాలూకా నాయకుడు ఆవుల రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలో దాల్మియా సిమెంట్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీ వర్కర్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సర్సిల్క్ వర్సెస్ మార్కెట్ టీమ్‌లు తలపడగా, మార్కెట్ టీమ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీ అందజేశారు. మాజీ కౌన్సిలర్ మోని, క్రికెటర్ జీబ్బి, తాపీ మేస్త్రి సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, గౌస్, దాల్మియా టెక్నికల్ టీమ్ సభ్యులు సాయికిరణ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



ఎల్కపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

పెంచికల్‌పేట్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో ఆదివారం పర్యటించి సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గంగ పుత్ర కాలనీలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గంగపుత్రులకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, చంద్రమౌళి, ఇలియాస్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

దహెగాం: ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అమలు చేసేందుకు ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈక్రమంలో దహెగాం మండలంలోని దిగిడ గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆదివారం మండల ప్రత్యేకాధికారి సహజీవన్ అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేందర్, మాజీ జెడ్పీటీసీ రామారావు, ఎస్సై రాజు, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలను మండలంలోని సుస్మీర్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి నదిముద్దీన్ ఆదివారం ప్రారంభించారు. 82 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధిత పత్రాలు అందించారు. 18 మందికి రేషన్ కార్డులు, 248 మందికి రైతు భరోసా, 9 మందికి రైతు ఆత్మీయ భరోసా పత్రాలు అందించినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ భూమేశ్వర్, ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరీ శంకర్, సహకార సంఘం చైర్మన్ ఓంప్రకాశ్, సిర్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీవర్ధన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుస శంకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్: లోడుపల్లిలో లబ్ధిదారులకు రేషన్‌కార్డు అందజేస్తున్న అధికారులు



రెబ్బెన: పత్రాలు అందజేస్తున్న డీపీవో భిక్షపతి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కౌటాల: పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. ఆదివారం కౌటాల మండలం నాగేపల్లి గ్రామంలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి విడతల వారీగా అన్ని గ్రామాల్లో సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. అంతకు ముందు సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, డీఆర్‌డీవో దత్తరావు, ఇన్‌చార్జీ తహసీల్దార్ మస్కూరీ అలీ, ఎంపీడీవో కోట ప్రసాద్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



కౌటాల: లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

చింతలమానెపల్లి: ప్రజలకు నేరుగా పథకాలు చేరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. పథకాల అమలులో భాగంగా మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ లబ్ధిదారులకు సంబంధిత పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపీవో సుధాకర్ రెడ్డి, ఏవో కార్తీష, అధికారులు పాల్గొన్నారు.

రెబ్బెన: ప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని డీపీవో భిక్షపతి గౌడ్, తహసీల్దార్ రామ్మోహన్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పాశిగాంలో ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో శంకరమ్మ, ఏవో దిలీప్‌కుమార్, ఏఈవోలు రాకేశ్, సంజీవ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఈఈ ప్రభాకర్ రావు అన్నారు. మండలంలోని లోడుపల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యమాలను ప్రారంభించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో అల్బర్ట్, ఏవో మనీషా, డీటీ శ్రీనివాస్, ఎస్సై కొమురయ్య, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకు అవార్డు

బెజ్జూర్: ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్సై ప్రవీణ్ కుమార్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఆదివారం అవార్డు అందజేశారు.



అవార్డు అందుకుంటున్న బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్

చెక్కు అందజేత

సిర్పూర్(టి): మండలంలోని ఇటిక్యాల పహాడ్ గ్రామానికి చెందిన లెండుగురె శంకర్ ఆవు పెద్దపులి దాడిలో మృతి చెందగా అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి ఆదివారం రూ.25వేల నష్టపరిహారం చెక్కును యజమానికి అందించారు.